AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
twitter akshithanews
akshithatelugudaily
ఆదివారం 11, మే 2025
సంపుటి : 15
సంచిక : 195
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్


# సమరం వద్దు.. శాంతికి చోటు

## భారత్ -పాక్ దేశాల అంగీకారం

- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- యుద్ధం చేయడానికి సత్తా..సత్తువ లేకుండా చేసిన భారత్
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనికి శక్తిని చాటిన భారత్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్
- ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం

పేజీ 2లో





దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా.. .కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధం కాదు కదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది.



# కాల్పులకు బ్రేక్

- రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు
- సోషల్ మీడియాలో డోనాల్డ్ ట్రంప్ పోస్ట్

భారత్– పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు.

# పాక్‌కు వణుకు

- రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు
- బహీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

పేజీ 2లో



# కాశ్మీర్ ప్రజలకు అండగా ఉంటాం

- మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం
- కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి

పేజీ 2లో



# అట్టహాసంగా అతివల పోటీలు

- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సీఎం రేవంత్



వివరాలు 8లో..

నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి.

# విరమణకు పాక్ తూట్లు

## శ్రీనగర్‌లో మళ్ళీ డ్రోన్లు

శీనగర్‌లో మళ్లీ డ్రోన్ల కలకలం రేపుతోంది. భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన మూడు గంటల్లోనే సరిహద్దులో మళ్లీ కాల్పులు చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలి గించింది. జమ్ము సెక్టార్లో పాకిస్థిన్ సీజ్ ఫైర్ ఉల్లంఘించినట్టు తెలుస్తోంది.శ్రీనగర్‌లోని ఆరు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్టు సమాచారం.



వివరాలు 4లో..



# పాక్ కు వణుకు

## రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు

## బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కాల్పులకు బ్రేక

## రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు

## సోషల్ మీడియాలో డోనాల్డ్ ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :**

భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు-చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌లో కీలక ఉగ్రవాదులు హతం

## వివరాలు వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు

న్యూఢిల్లీ,
ఆపరేషన్ సిందూర్‌లో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు- అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, చనిపోయిన వారిలో లష్కరే తోయిబా, జైషే ఉగ్రసంస్థల్లో కీలకంగా ఉన్న ముదస్సర్ ఖాదియన్ ఖాస్, హాఫీజ్ ముహమ్మద్ జమీల్, మొహమ్మద్ యూసుఫ్ అజార్, ఖలీద్ (అబు ఆకాషా), మొహమ్మద్ హసన్ ఖాన్ అనే ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. ఇందులో మొహమ్మద్ యూసుఫ్ అజార్.. జైషే చీఫ్ మసూద్ అజార్ బావమరిది అని నివేదికలు వెల్లడించాయి. కాగా, ఈ దాడుల్లో మసూద్ ఇప్పటికే తన సోదరుడిత్ సహా 10 కుటు-ంబ సభ్యులు, నలుగురు సన్నిహితులను కోల్పోయాడు. ఈ విషయాన్ని అంగీకరిస్తూ లేఖ కూడా విడుదల చేశాడు. ఎయిర్ ఇండియా హైజాక్ సూత్రదారి తొలగించబడిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలలోని అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులలో కొందరు, లష్కరే తోయిబా మరియు జైషే మొహమ్మద్ రెండింటితో బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు.

# సమరం వద్దు..శాంతికి చోటు

## నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి

## ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక

## భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు

## కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం

## భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం

## యుద్ధం చేయడానికి సత్తా..సత్తువ లేకుండా చేసిన భారత్

## చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు

## పరిమిత దాడులతో సైనిక శక్తిని చాటిన భారత్

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్

## ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం


**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా.. .కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అద్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవా లంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపు కోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్- పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

# కాశ్మీర్ ప్రజలకు అండగా ఉంటాం

## మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం

## కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి



**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.







# దేశ రక్షణకు ఏకతాటిపై యువత

## మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ చేపట్టిన వాక్ కార్యక్రమం

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా విద్యార్థుల ర్యాలీ, వీర జవాన్ మురళినాయక్‌కు ఘన నివాళి







**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

దేశ భద్రత కోసం భారత్ చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" కు మద్దతుగా మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ ఆధ్వర్యంలో సూరారం లో ఘనంగా వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పాల్గొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళినాయక్‌కు నేతలు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, "సైనికులు సరిహద్దుల్లో పోరాడుతూ ప్రాణత్యాగం చేస్తుంటే, మనం దేశంలో అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. పాకిస్తాన్ దొంగచాటుగా చేస్తున్న దాడులకు ఇక గుణపాఠం చెబాల్సిన సమయం వచ్చింది," అని అన్నారు. భారత సైనికుల పట్ల 140 కోట్ల ప్రజల మద్దతు ఉందని, ప్రజల సంఘీభావమే వారి ధైర్యానికి నిలువెత్తు అండగా ఉంటుందన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, "భారత యువత జాతీయత భావనతో ముందుకు సాగాలి. ఇలాంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందిస్తాయి," అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, "ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా మరింతగా పెంచారు. అన్ని దేశాల మద్దతు కూడగట్టగలగడం గొప్ప విజయం," అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విద్యా సంస్థల విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాక్ సందర్భంగా 'వందే మాతరం', 'భారత్ మాతా కీ జై', 'జై జవాన్' నినాదాలతో విద్యా పీఠ్ ప్రాంగణం మార్మోగింది. నిర్వాహకులు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు యువతలో జాతీయ ఆత్మవిశ్వాసాన్ని పెంచి, దేశ సేవ పట్ల ఆకర్షణను కలిగిస్తాయి," అని తెలిపారు. ఇది సైనికుల పట్ల కృతజ్ఞతగా, దేశ భద్రత పట్ల ప్రజల బాధ్యతను చాటిచెప్పే ప్రయత్నమన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను నా కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల విద్యా స్థాయిని పెంచినపుడే సాంకేతికంగా, సామాజికంగా అభివృద్ధి సాధిస్తారు

**వరంగల్, అక్షిత బ్యూరో:**




బలహీనవర్గాల విద్యా స్థాయిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి ఒక నివేదికను అందజేశామని బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ తండు నాగయ్య తెలియజేసినారు. శుక్రవారం హైదరాబాద్ ఎడ్యుకేషన్ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఎడ్యుకేషనల్ స్టేటస్ ఆఫ్ బీసీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై జరిగిన వర్క్ షాప్ లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ప్రతినిధులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో బీసీల విద్యాస్థాయి, విద్యా విషయాలలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం చేసి స్థాయి పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య, ప్రొఫెషనల్, సాంకేతిక విద్యలలో బీసీల విద్యా స్థాయిని పెంచడానికి చెప్పటాల్సిన చర్యలపై కమిషన్ కి నివేదిక అందజేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాన్ని ఆంక్షలు లేకుండా అమలు చేయాలని పూలే విదేశీ విద్యా జ్యోతి లాంటి పథకం ద్వారా లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రాథమిక విద్యలో డ్రాప్ ఔట్ ని తగ్గించాలని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను క్రోడీకరించి బలహీన వర్గాల విద్యా స్థాయిని పెంచటానికి కమిషన్ పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుందని తెలియజేసినారు.

# జాతీయ విశిష్ట సేవ పురస్కారాలు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కేంద్రానికి చెందిన ఏఎస్ఐ పల్లకిషోర్ కుమార్ కు పోలీస్ సేవాలైఫ్ అవార్డు సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ చలమల హైమావతి ఆధ్వర్యంలోఈ యొక్క అవార్డు కార్యక్రమం హైదరాబాదులో నాకు నేను చేసే సేవా కార్యక్రమాలు మరియు తబలా వాయిద్యం, సింగర్ గా, గుర్తించి నాకు ఈ యొక్క అవార్డు ఇవ్వనైనది ఈ యొక్క కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి సభ్యుడు రాధా,శిరీష, కవిత, వెంకట్రావు, సాంబశివ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్. కె. నరసింహ ఎస్పీ

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**



5వ తేది నుండి గత వారం రోజులుగా సూర్యాపేట జిల్లా పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సూర్యాపేట పట్టణం, సూర్యాపేట రూరల్ పరిధిలో పట్టుబడిన 73 మంది మైనర్ పిల్లలను వారి తల్లిదండ్రులను పిలిపించి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు వాహన చట్టాలు, రోడ్డు భద్రత, ప్రభుత్వం అములోకి తెచ్చిన కొత్త నిభందనలు, జరిమానా, శిక్షలు,వాహనయజమానులపై,తల్లిదండ్రులపై చర్యలు మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు వాహన యజమానులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టాలు వాటి పరిణామాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల పటిష్టంగా పనిచేస్తుందని, ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాల నివారణలో కోసం నూతనమైన కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ఈనెల 5వ తేదీ రోజు నుండి వారం రోజులుగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో మరియు ముఖ్య పట్టణాల్లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వాహనాలు నడుపుతున్న 239 మంది పిల్లలను గుర్తించి వాహనాలు సీజ్ చేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది, ఈ స్పెషల్ డ్రైవర్ నందు సూర్యాపేట పట్టణం మరియు రూరల్ పరిసర ప్రాంతాల్లో పట్టుబడిన 73 మంది పిల్లలను వారి తల్లిదండ్రులను వాహన యజమానులను సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఈరోజు ఇక్కడ కౌన్సిలింగ్ నిర్వహించినామని తెలిపారు. పిల్లలు ఎదగడం అంటే భౌతికంగా ఎదగడం కాదు వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడం అన్నారు పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని వారికి వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాల బారిన పడేస్తున్నారు అని తెలిపారు. పిల్లలను ఆదిలోనే మంచి లక్షణాలు అలవరుస్తూ పెంచాలి, ఎవరైనా చెడు ప్రవర్తన కలిగి ఉంటే వారికి కౌన్సిలింగ్లు నిర్వహించి లేదా చట్టపరిధిలో అవగాహన కల్పిస్తూ మంచి మార్గం వైపు నడిచేలా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన నియమ నిభదనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఒక్కసారి పట్టుబడితే అతనికి 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని గుర్తు చేశారు, అలాగే గరిష్టంగా 25 వేల రూపాయల జరిమానా విధించడం తల్లిదండ్రులపై వాహన యజమానులపై చర్యలు తీసుకుంటూ జైలుకు పంపడం లాంటివి ఈ కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి స్పెషల్ డ్రైవ్ లను కొనసాగిస్తామని వాహన చట్టాల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట సబ్ డివిజన్,డిఎస్పిపార్థసారథి,సూర్యాపేట పట్టణ సిఐ వీర రాఘవులు, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సైలు ఆంజనేయులు బాలు నాయక్, సాయిరాం, ఏడుకొండలు, ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూడికతీత పనులు క్షేత్ర స్థాయిలో లో పర్యటించి పనులు వేగంగా జరగాలని అధికారులను ఆదేశించిన మేయర్ గుండు సుధారాణి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా పరిధిలోని బొందివాగు, మ్యూజికల్ గార్డెన్స్ వద్ద భద్రకాళి నాలాలో కొనసాగుతున్న పూడికతీత ప్రక్రియను గ్రేటర్ వరంగల్ నగర మేయర్, గుండు సుధారాణి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నాలాల పూడికతీతలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఏఈలు మోజామిల్, హబీబ్, రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నర్సయ్య గూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం స్థానిక ఎస్ ఐ రవీందర్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరానికి దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న



అంబేద్కర్ యూత్ ను ఎస్ఐ రవీందర్ నాయక్ అభినందించారు.కార్యక్రమంలో అలక సైదిరెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్,కంపసాటి కృష్ణ,నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి,ఉదయ్ సింహారెడ్డి,మన్నెం సతీష్,మన్నెం వెంకన్న,నన్నేపంగ శ్రీను,బిక్షం,సందీప్,నాగరాజు,సైదులు నాయుడు,యారవ సురేష్,చారి,ధనుష్,ఉదయ్,చందు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు గర్వకారణం...

## విజన్ ఐఏఎస్ సెమినార్‌లో ఆశావహులకు స్ఫూర్తినిచ్చిన యుపిఎస్ సి టాపర్ ఎన్ చేతన రెడ్డి (ఎ.ఐ.ఆర్ ?)110

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

విజన్ ఐఏఎస్ హైదరాబాద్ మే 9 శుక్ర వారం 2025న ఒక స్ఫూర్తిదాయకమైన సెమినార్‌ను నిర్వహించింది, విజయవంతమైన యుపిఎస్సి ఆశావహులను వారి ప్రయాణాలు మరియు వ్యూహాలను పంచుకోవడానికి ఒకచోట చేర్చింది. యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2024లో ఆకట్టుకునే రీతిలో ఆల్ ఇండియా ర్యాంక్ (ఎ ఐ ఆర్?) 110ని సాధించిన ఎన్ చేతన రెడ్డి వీరిలో ఒకరు. తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన చేతన రెడ్డి బిట్స్ పిలాని, హైదరాబాద్ క్యాంపస్ (2018) నుండి ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో బి టెక్ గ్రాడ్యుయేట్ చేశారు. ఆమె యుపిఎస్ సి ప్రయాణ ప్రారంభానికి ముందు, ఆమె ప్రముఖ టెక్ సంస్థలు క్వాల్కామ్ మరియు ఎన్విదియ లో 2.5 సంవత్సరాల వృత్తిపరమైన అనుభవాన్ని పొందారు. చేతన తన ఐచ్ఛిక అంశంగా సోషియాలజీని ఎంచుకున్నారు. విజన్ ఐఏఎస్ లో తరగతి గది విద్యార్థిని. ఆమె విజయం ఆమె అచంచలమైన అంకితభావం, వ్యూహాత్మక సంసిద్ధత మరియు ప్రజా సేవ పట్ల లోతైన నిబద్ధతకు నిదర్శనం. ఈ సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ, తన నాలుగు ప్రయత్నాల ప్రయాణంలో స్థిరత్వం, స్వీయ-క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమానికి విజన్ ఐఏఎస్ యొక్క సౌత్ రీజియన్ బ్రాంచ్ హెడ్ శ్రీ కృష్ణ సింగ్ అధ్యక్షత వహించారు, చేతన రెడ్డి సాధించిన విజయానికి మేము గర్వపడుతున్నాము. తమ విద్యార్థులలో పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్న శ్రేష్ఠత మరియు సంకల్పాన్ని ఆమె సూచిస్తుంది. ఆమె ప్రయాణం ఆశావహ సివిల్ సర్వెంట్లకు ప్రేరణగా నిలుస్తుంది అని శ్రీ సింగ్ అన్నారు. ఈ సెమినార్‌లో ప్రభావవంతమైన సంసిద్ధత వ్యూహాలు, సమాధానాల రాసే పద్ధతులు మరియు మానసిక ఆరోగ్యం గురించి పరిజ్ఞానం గురించి వెల్లడించారు. జిఎస్ ఫౌండేషన్ కోర్సు మరియు అంతకు మించిన అంశాలలో చేరిన విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు.



# నాగపురిలో ముందస్తు బడిబాట

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండల పరిధిలోని నాగపురి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జెడ్ పి హెచ్ఎస్ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు కలిసి శనివారం గ్రామ వార్డులలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎలికట్టె అయి లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందిస్తారని, గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, అందె విజయ్ కుమార్, మనోజ్, భవాని పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## విద్వేష ప్రచారం విభజన

# కుట్రలకే ఊతం

### సంపాదకీయం...

పహల్గాంలో పర్యాటకుల అమానుష హత్యాకాండపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు కొనసాగుతున్నాయి. కంప్యూటర్ మోనిటర్లపైన, స్మార్ట్‌ఫోన్ల తెరలపైన కనిపించే చిత్రాలతో ఘటనలను కథనం చేసే ప్రస్తుత కాలంలో ఈ ఘోరమైన సన్నివేశాన్ని గురించి ఎవరైనా ఇంకేం ఆశించగలుగుతారు? వారిలో మృతులను మతపరంగా నిర్ధారించుకొని మరీ ప్రాణాలు తీసినట్టు తెలిసి రావడంతో ఈ బాధ మరింత తీవ్రమవుతున్నది. అలాంటి ఘాతుక చర్య ఆలోచనా శక్తిగల వారిని కదిలించకుండా ఉండదు. ఇందుకు కారకులైన నేరస్తులను ఎంత తీవ్రంగా ఖండించినా తక్కువ అవుతుంది. అయితే ఈ రోజున ఈ ఘాతుకానికి పాల్పడిన వారి పట్ల, వారిని నడిపించే వారి పట్ల ఒక జాతిగా, దేశంగా, ప్రజానీకంగా సమైక్యంగా ఎలా స్పందించాలన్నది మన ముందున్న సవాలు. ఇది కచ్చితంగా అవసరమైనది. ఆ పని జరిగేలా చూడడం కోసమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటైంది. ఆ సమావేశం ముక్త కంఠంతో ఈ ఘాతకాన్ని ఖండించటమే కాక నేరస్తులను పట్టుకోవడంలో సహకరించాలని తీర్మానించింది. ఈ క్లిష్ట సమయంలో చర్య తీసుకోవడానికి అసాధారణమైన రీతిలో అంత విస్తృత ప్రాతిపదికన ఆమోదం తెలపడం అంటేనే ఈ సవాలు తీవ్రత ఎంతో తెలుస్తుంది.




### చేయకూడనిదేంటి?

ఈ సమయంలో చేయవలసింది ఏమిటి, చేయకూడనిది ఏమిటి అన్నది తక్షణం నిర్ణయించుకోవాల్సిన అంశం. ఏం చేయాలన్నది ప్రభుత్వం మాత్రమే నిర్ణయించగలుగుతుంది. అయితే విభిన్నతతో కూడిన ప్రజలుగా మనం ఏం చేయకూడదో కూడా ఏకశిలా సదృశ్యమైన ఐక్యతతో నిర్ణయించుకోవాలి. ఇప్పుడు, బహుశా ఎప్పుడూ%ా%టెర్రరిస్టులు భారతీయుల వైవిధ్యాన్ని దెబ్బకొట్టదగిన ఒక బలహీనతగా పరిగణించి దాడులు గురిపెడుతుంటారు. కనుక బైసరన్‌లో మృతులను మతాన్ని బట్టి ఎంపిక చేయడం వెనుక ఉన్న దుష్ట కుట్ర అర్థం అవుతుంది. తద్వారా ప్రజలను మతపరంగా విభజించాలనే టెర్రరిస్టు నేరస్తుల కుటిల పన్నాగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మనం సాగినవ్వరాదు. అయితే కచ్చితంగా ఈ విషయంలోనే ప్రజలమైన మనం హిందుత్వ ప్రచారాలకు లోబడిపోయే అవకాశం వుంటుంది. రాజకీయ సైద్ధాంతిక ఆధిక్యత కోసం ఇలాంటి మత సమీకరణాన్ని అంచుల దాకా తీసుకుపోవడం ఆ ప్రచారం లక్ష్యం. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రధాన స్రవంతి కార్పొరేట్ మీడియాను సాధనంగా చేసుకుంటారు. ఎందుకంటే అది ఎప్పుడూ పాలక వ్యవస్థల పట్ల మొగ్గు చూపుతుంది.

### సోషల్ మీడియాలో విష ప్రచారం

అయితే విజ్ఞతకు, సుస్థిరతకు అసలైన ముప్పు సోషల్ మీడియాలో విషపూరిత కోణాల నుంచి ఉత్పన్నమవుతోంది. ఈ విచ్ఛిన్నత ప్రాణాంతక స్వభావం సంతరించుకోవడానికి కారణం కూడా ఉంది. హిందూత్వ శక్తులు, వారి సమాచార విభాగం ఐటీ సెల్ ఆధ్వర్యంలో విద్వేష పూరితమైన కట్టుకథలు వదలడానికి ఒక యంత్రాంగం ఏర్పాటు చేశారు. కొంతకాలం కిందట అమిత్ షా మాట్లాడుతూ తాము 32 లక్షల వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ఏ విషయమైనా గంట లోపలే దేశమంతా వైరల్ చేయగలమని ప్రకటించారు. దీని ఫలితాలు అందరికీ కనిపిస్తూనే ఉన్నాయి. ఆన్‌లైన్‌లో అసత్య ప్రచారాల విద్వేష ప్రభావంపై యునెస్కో ఇప్సాస్ నిర్వహించిన సర్వే ఈ వాస్తవాన్ని వెల్లడించింది. భారతదేశంలో ఆ సర్వేకు స్పందించిన 64 శాతం మంది అసత్య కథన వార్తలు, విద్వేషాలు వ్యాప్తిలో సోషల్ మీడియాదే ప్రధాన నేరస్థ పాత్ర అని చెప్పారు. దురదృష్టవశాత్తు భారతీయ పట్టణ వాసుల్లో ప్రతి ఇద్దరిలో ఒకరు (56 శాతం) వార్తలు, కథనాలు తెలుసుకోవడానికి తాము సోషల్ మీడియా సమాచారంపైనే ఆధారపడతామని కూడా చెప్పారు. పహల్గాం దారుణ ఘటన తర్వాత సాధారణంగా కాశ్మీరీలు, ప్రత్యేకించి ముస్లింలు లక్ష్యంగా సోషల్ మీడియాలో విద్వేష ప్రచారం పొంగిపొర్లింది.

కాశ్మీరీల సంఘీభావం

క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉన్నప్పటికీ ఇలా జరగడం గమనించదగింది. మృతులు, బాధితుల పట్ల సంఘీభావం తెల్పడంలో కాశ్మీరీలు అగ్ర భాగాన నిలబడ్డారు. కాశ్మీరీ ముస్లిం పోనీ అశ్వికుడు టెర్రరిస్టుల నుంచి తుపాకీ లాక్కుని ఎదురు దెబ్బ తీయబోగా తనపై తూటాల వర్షం కురిపించి ప్రాణాలు తీశారు. పర్యాటక రంగంతో ముడిపడిన డ్రైవర్లు, ఇతర స్థానికులు సౌకర్యార్థం ఆహారం నుంచి వసతి సదుపాయం వరకు సమస్తమూ సమకూర్చారు. టెర్రరిస్ట్ ఘాతుకాన్ని ఖండిస్తూ కశ్మీర్ లోయలో పట్టణాలు, నగరాలన్నిటా పూర్తి బంద్ పాటించి దుకాణాలన్నీ మూసి వేశారు. దానివల్ల తమ ఉపాధి పోతుందని తెలిసినా తక్కిన దేశంతో పాటు వారు ఆ విధంగా చేయడం అపూర్వమైన చర్య. మూలాల నుంచి వ్యక్తమైన ఈ ప్రజా కార్యాచరణను మరింత ప్రతిబింబిస్తూ జమ్ము కాశ్మీర్ శాసనసభ అసాధారణమైన మానవతతో సంఘీభావం వెల్లడించింది.

### గుండెలు పిండే కథ

అయితే పహల్గాం పచ్చిక బైళ్లలో జరిగిన ఈ హత్యాకాండలో నౌకా దళాధికారి అయిన తన భర్తను కోల్పోయిన హిమాన్షి నర్వాల్‌పై అత్యంత విషపూరితంగా సైబర్ దాడి సాగించటం అన్నిటిని మించి మనసును కలచివేస్తుంది. మనం ఎంత ప్రమాదకరమైన అగాధపు లోతుల్లో దిగబడి పోయామో ఆమె హృదయ విదారక స్థితిని బట్టి తెలుస్తుంది. తన భర్త మృతదేహాన్ని ఒళ్ళో పెట్టుకున్న హిమాన్షి శోక తప్త వదనమే ఈ విషాదం తీవ్రతను, నేరం అమానుషత్వాన్ని చెప్పేలా వైరల్ కావడం మరింత విపరీతం. అయినా ఆమె అంత విషపూరితమైన దాడులకు ఎందుకు గురికావాల్సి వచ్చిందంటే ఆమె అచంచలంగా ఇచ్చిన జవాబే కారణం. "ముస్లింలకు, కాశ్మీరీలకు వ్యతిరేకంగా ప్రజలు దాడి చేయాలని మేము కోరుకోవడం లేదు. మాకు న్యాయం మాత్రం కావాలి" అని ఆమె అనడం, విద్వేష వర్గాలతో గొంతు కలపడానికి నిరాకరించడం వారు భరించలేక పోయారన్నమాట.

---

## శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామికి విరాళం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయా లో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్మించే 100 రూముల కాటేజీలో ఒక్కొక్క కాటేజీకి 15 లక్షల రూపాయలు విరాళంగా నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా కరీంనగర్ పట్టణానికి చెందిన ఉప్పల శ్రీనివాస్ కళ్యాణి దంపతులు పదిహేను లక్షల రూపాయల విరాళం చెక్కు రూపంలో కార్యనిర్వహణాధికారి ఎస్ అన్నపూర్ణ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అంజి రెడ్డి, ఉన్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తుల వసతి గురించి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు కమిషనర్ ఆదేశాల మేరకువంద గదుల కాటేజీ సత్రం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సత్రం పూర్తయితే భక్తులకు వసతి కల్పించిన వారమైతమని వారు తెలిపారు. ఈ సత్ర నిర్మాణానికి సుమారు 17 కోట్ల రూపాయలు



వ్యయంతో ఎస్టిమేట్లు వేయడం జరిగిందని గ్రౌండ్ ఫ్లోర్ కాటేజీలు సుమారు ఐదు కోట్ల రూపాయలు దేవస్థాన నిధులతో తెలంగాణ దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈవో తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఏ దేవాలయం అభివృద్ధి చెందాలంటే దాతల సహకారంతో అభివృద్ధి జరుగుతుందని ఈవో మాట్లాడారు. దేవాలయంలో ఉన్న దాతలకు ధర్మకర్తల మండలి వారితో చర్చించి త్వరలోనే గుర్తింపు కార్డు అందజేస్తామని ఈవో ఈ సందర్భంగా తెలిపారు.

---

# విరమణకు పాక్ తూట్లు

## శ్రీనగర్ లో మళ్లీ డ్రోన్లు



**అక్షిత న్యూస్:**

శ్రీనగర్‌లో మళ్లీ డ్రోన్ల కలకలం రేపుతోంది. భారత్ %-% పాక్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన మూడు గంటల్లోనే సరిహద్దులో మళ్లీ కాల్పులు చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగించింది. జమ్మూ సెక్టార్లో పాకిస్థిన్ సీజ్ ఫైర్ ఉల్లంఘించినట్టు తెలుస్తోంది. శ్రీనగర్‌లోని ఆరు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్టు సమాచారం. డ్రోన్ దాడి జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, శ్రీనగ్ లో డ్రోన్లు తిరుగుతున్నట్టు ఓ ట్వీట్ షేర్ చేసిన కశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా%ా% ఇక సీజ్ ఫైర్ లేనట్టేనని పేర్కొన్నారు. శ్రీనగర్ లో ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ యాక్టివ్ అయ్యిందని, డ్రోన్లు కనిపిస్తే కూల్చివేయాలని బీఎస్ఎఫ్‌కు ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్, రాజస్థాన్‌లోని బార్మెర్, గుజరాత్‌లోని కచ్‌లలో డ్రోన్ దాడులు జరిగుతున్నాయి. శ్రీనగర్‌లోని చినార్ కార్ప్స్ ప్రధాన కార్యాలయం లక్ష్యంగా చేసుకుని పాక్ డ్రోన్ దాడికి పాల్పడింది. భారత వైమానిక రక్షణ దళాలు పాక్ డ్రోన్లను కూల్చివేసాయి. శ్రీనగర్, జమ్ము, ఫారోజ్ పూర్, పఠాన్ కోట్, బికనీర్ తోపాట రాజస్థాన్ సరిహద్దులోని బార్మర్, జైసల్మేర్ నగరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు బ్లాక్ ఔట్ అమ్మలో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా బలగాలను అప్రమత్తం చేసి, పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# విరాట్ టెస్టులకు గుడ్ బై?

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొద్ది రోజుల కిందటే బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జూన్?లో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటన కంటే ముందే విరాట్ టెస్టులకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నాడట. తన రిటైర్మెంట్ ఆలోచనను పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐకు విరాట్?కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.బీసీసీఐ కూడా దీనిపై స్పందించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రిటైర్మెంట్ విషయంలో మరోసారి ఆలోచించుకోవాలని విరాట్?కు సూచించిందట. ఇక త్వరలోనే ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ఈ సిరీస్?తోనే టీమ్ఇండియా 2025- 27 వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్ ప్రారంభం కానుంది. ఒకవేళ విరాట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే, ఈసారి ఇంగ్లాండ్?కు వెళ్లే జట్టులో అనుభవం లేని యంగ్ ప్లేయర్లే ఉండే ఛాన్స్ ఉంది.కాగా, 36ఏళ్ల విరాట్ ఇప్పటివరకు 123 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలు ఉన్నాయి. ఏడుసార్లు 200ం స్కోర్ సాధించాడు. ఇక 2014లో కెప్టెన్?గా ప్రమోట్ అయ్యాడు. 68 టెస్టుల్లో టీమ్ఇండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో భారత్ 40మ్యాచ్?ల్లో విజయం సాధించింది. 17 టెస్టుల్లో ఓడగా, 11 డ్రా గా ముగిశాయి. విన్నింగ్ పర్సెంటేజీ 58.82గా ఉంది. గతేడాది టీ20 వరల్డ్?కప్? ఫైనల్? మ్యాచ్ అనంతరం పొట్టి ఫార్మాట్?కు విరాట్ రిటైర్మెంట్ ఇచ్చేశాడు. అప్పట్నుంచి టెస్టు, వన్డేల్లో కొనసాగుతున్నాడు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కూడా టీ20 నుంచి తప్పుకున్నారు. ఇక రోహిత్ శర్మ రీసెంట్?గానే టెస్టు ఫార్మాట్?కు కూడా గుడ్? బై చెప్పాడు. జూన్‌లో ఇంగ్లండ్ టూర్‌కు టీమిండియా వెళ్లనుంది. దీని కోసం జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇంతలో రోహిత్ మొదట తప్పుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ కూడా అదే బాటలో వెళ్తున్నాడు. టెస్టు ఛాంపియన్ షిప్ రేస్ మొదలుకానుంది. ఇలాంటి టైంలో ఇంగ్లండ్ టూర్‌కు కీలకమైన ఇద్దరు సీనియర్లు లేకపోవడం పెద్ద లోటు కానుంది. అందుకే రోహిత్‌ను ఎలాగో అపలేకపోయిన బీసీసీఐ, కోహ్లీనైనా ఆపాలని చూస్తున్నట్టు కనిపిస్తోంది. టెస్టుల్లో అడుగు పెట్టినప్పటి నుంచి కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. కేవలం గతేడాది నుంచి మాత్రమే కోహ్లీ ఫామ్‌లో ఉండటం లేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చాలా ఇబ్బంది పడ్డాడు. ఐదు టేస్టులు ఆడిన కోహ్లీ కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. పెర్త్‌లో సెంచరీ చేసి ఫామ్‌లోకి వచ్చినట్టే అనిపించుకున్నా తర్వాత మ్యాచ్‌లలో ప్రభావం చూపలేకపోయాడు. నాలుగు మ్యాచ్‌లలో కేవలలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఈ టెస్టు సిరీస్‌లో పది సార్లు అవుటైన కోహ్లీ 8సార్లు కూడా స్లిప్‌లోనే క్యాచ్ ఇచ్చిన తన బలహీతను బహిర్గతం చేసుకున్నాడు.ఇప్పటి వరకు కోహ్లీ 123 టెస్టులు ఆడాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. మొత్తంగా 9,230 పరుగులు చేశాడు.




## త్వరలోనే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుంది

### మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ

**అక్షిత ప్రతినిధి :**

భారత్?లో నెలకొన్న టెన్షన్ వాతావరణం కారణంగా 2025 ఐపీఎల్? టోర్నమెంట్?ను బీసీసీఐ వారం రోజులు వాయిదా వేసింది. ఈ సీజన్?లో ఇంకో 16 మ్యాచ్?లు (లీగ్ ం ప్లే ఆఫ్స్, ఫైనల్) మిగిలి ఉన్నాయి. అయితే ఈ టోర్నీ మళ్లీ ఎప్పుడు పునః ప్రారంభం అవుతుందోనని ఇప్పటికైతే క్లారిటీ లేదు. అయితే దీనిపై మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. త్వరలోనే ఐపీఎల్? రీ స్టార్ట్ అవుతుందని చెప్పాడు.భారత్ దాడిని మరికొంత కాలం తట్టుకునే శక్తి పాకిస్థాన్?కు లేదని గంగూలీ అన్నాడు. బీసీసీఐ తప్పకుండా ఈ ఐపీఎల్ టోర్నీని పూర్తి చేస్తుందని పేర్కొన్నాడు. 'భారత్?లో ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొంది. అందువల్లే బీసీసీఐ ఐపీఎల్‌ను వాయిదా వేసింది. భారత క్రికెటర్లే కాకుండా టోర్నీలో ఫారిన్ ప్లేయర్లు చాలా మంది ఆడుతున్నారు. వారి భద్రత విషయంలో అస్సలు రాజీ పడకూడదు' అని గంగూలీ వ్యాఖ్యానించాడు'ఐపీఎల్ 2025 సీజన్ త్వరలోనే రీ స్టార్ట్ అవుతుంది. టోర్నీ ప్రస్తుతం కీలక దశలో ఉంది. ధర్మశాల, దిల్లీ, చండీగఢ్, జైపుర్ స్టేడియాల్లో ఇంకొన్ని మ్యాచులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే. పంజాబ్- దిల్లీ మ్యాచ్? సమయంలో ఏం జరిగిందో చూశాం. అయితే ప్రస్తుత ఒత్తిడిని ఇంకొంత కాలం తట్టుకునే సీన్ పాక్?కు లేదు. త్వరలోనే పరిస్థితులు అదుపులోకి వస్తాయి. బీసీసీఐ తప్పకుండా ఐపీఎల్‌ను పూర్తి చేస్తుంది' అని గంగూలీ తెలిపాడు.అయితే, తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సీజన్ మే 25దాకా జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ వాయిదా పడింది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్?ల ప్రకారం, ప్రస్తుతం పాయింట్స్ టేబుల్?లో గుజరాత్ జెయింట్స్ (16), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16), పంజాబ్ కింగ్స్ (15), ముంబయి ఇండియన్స్ (14) జట్లు వరుసగా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

# 2 రోజులు.. రూ.7 లక్షల కోట్లు..

## భారీగా నష్టపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్ మరో 880, నిఫ్టీ 266 పాయింట్లు పతనం మదుపరులపై భారత్-పాక్ ఉద్రిక్తతల ప్రభావం రక్షణ రంగ షేర్లకు పెరిగిన గిరాకీ

**న్యూఢిల్లీ,**

దేశీయ స్టాక్ మార్కెట్లపై భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. రెండు రోజుల్లో మదుపరుల సంపద రూ.7 లక్షల కోట్లకుపైగా ఆవిరైపోయింది మరి. గురువారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 411.97 పాయింట్లు, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 140.60 పాయింట్లు పడిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమం లో శుక్రవారం సెన్సెక్స్ 880.34 పాయింట్లు లేదా 1.10 శాతం క్షీణించి 79,454.47 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 265.80 పాయింట్లు లేదా 1.10 శాతం కోల్పోయి 24,008 వద్ద నిలిచింది. ఫలితంగా గురు, శుక్రవారాల్లో సెన్సెక్స్ 1,292.31 పాయింట్లు, నిఫ్టీ 306.40 పాయింట్లు పతనమైనట్టు తేలింది. దీంతో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.7,09,783.32 కోట్లు తగ్గి రూ.4,16,40,850.46 కోట్లకు (4.86 ట్రిలియన్ డాలర్లు) పరిమితమైంది. గురువారం రూ.5,00,037.74 కోట్లు, శుక్రవారం రూ.2,09,745.58 కోట్లు దిగజారింది.

### మదుపరుల్లో భయం

అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు నిలకడగా ఉన్నప్పటికీ.. భారతీయ సూచీలు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయని, ఇందుకు కారణంగా భారత్-పాక్ సంఘర్షణలేనని మెహెతా ఈక్విటీస్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం సీనియర్ వీపీ ప్రశాంత్ తాప్సీ అన్నారు. ప్రస్తుత ఉద్రిక్తకర వాతావారణం మదుపరుల్లో భయాందోళనల్ని రేకెత్తిస్తున్నట్టు చెప్పారు. భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని బజాజ్ బ్రోకింగ్ రిసెర్చ్ విశ్లేషించింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరం కావడంతో మార్కెట్లు ఒత్తిడిలో ఉన్నాయని రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ రిసెర్చ్ సీనియర్ వీపీ అజిత్ మిశ్రా అభిప్రాయపడ్డారు.

### నీరసించిన రియల్టీ, బ్యాంకింగ్ షేర్లు

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 2.08 శాతం నష్టపోయాయి. యుటిలిటీస్ (1.50 శాతం), ఫైనాన్షియల్ సర్వీసెస్ (1.40 శాతం), విద్యుత్తు (1.11 శాతం), బ్యాంకింగ్ (1.04 శాతం), ఎఫ్ఎంసీజీ (0.65 శాతం), సర్వీసెస్ (0.63 శాతం) షేర్లూ నిరాశపర్చాయి. సెన్సెక్స్‌లో ఐసీఐసీఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.30 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.10 శాతం మేర నష్టపోయాయి.

### డిఫెన్స్ స్టాక్స్‌కు డిమాండ్

భారత్-పాక్ ఉద్రిక్తతల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లలో రక్షణ రంగ, దాని అనుబంధ రంగాల సంస్థల షేర్లకు మదుపరుల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తున్నది. రాబోయే రోజుల్లో భద్రతాపరమైన కోణంలో ఎక్కువగా ఖర్చుచేసే వీలుండటంతో అంతా డిఫెన్స్ స్టాక్స్‌ను కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. డ్రోన్ తయారీ కంపెనీల షేర్లకూ డిమాండ్ కనిపిస్తున్నది. శుక్రవారం ట్రేడింగ్‌లో బీఎస్ఈలో ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ షేర్ విలువ అత్యధికంగా 20 శాతం పుంజుకోవడం గమనార్హం. ప్రస్తుతం భారత్-పాక్ సంఘర్షణల్లో డ్రోన్ల ప్రయోగం, వాటి పాత్రను చూస్తూనే ఉన్నాం. 'ఇన్వెస్టర్ల నుంచి డిఫెన్స్ స్టాక్స్‌కు బాగా డిమాండ్ వ్యక్తమవుతున్నది. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యమే కారణం' అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, వెల్త్ మేనేజ్‌మెంట్ రిసెర్చ్ హెడ్ సిద్ధార్థ ఖేమ్కా అన్నారు. భారత్ డైనమిక్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ షేర్లకూ మార్కెట్‌లో ఒక్కసారిగా ఆదరణ పెరిగిందని రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ రిసెర్చ్ సీనియర్ వీపీ అజిత్ మిశ్రా తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## ఈక్విటీ ఫండ్లలోకి తగ్గిన పెట్టుబడులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు భారీగా తగ్గాయి. గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 3.24 శాతం తగ్గి రూ.24,269 కోట్లకు పరిమితమైనట్టు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా(ఆంఫీ) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయని, ఫలితంగా మదుపరులు ఈక్విటీ ఎంఎఫ్‌ల్లోకి పెట్టుబడులను తగ్గించుకుంటున్నారు. వరుసగా నాలుగో నెలలో కూడా పెట్టుబడులు తగ్గుముఖం పట్టడం విశేషం. మరోవైపు, డెబిట్ ఫండ్స్ రూ.2.02 లక్షల కోట్ల నుంచి రూ.2.19 లక్షల కోట్లకు చేరుకున్నాయి. మార్చి చివరినాటికి రూ.65.74 లక్షల కోట్లుగా ఉన్న మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఆ మరుసటి నెలకి రూ.70 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించింది. %-% మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నికర ఏయూఎం విలువ రూ.69,99,837.94 కోట్లుగా నమోదైంది. మార్చి నెల చివరినాటికి ఇది రూ.65,74,287.20 కోట్లుగా ఉన్నది. %-% ఫండ్లలో పెట్టుబడులు పెట్టిన వారు 23,62,95,024గా ఉన్నారు.



# మేము మీతో నిలబడతాము

## భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన

ఇండియా–పాకిస్తాన్ మధ్య సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో, భారత మహిళా క్రికెట్ జట్టు వైస్–కెప్టెన్ స్మృతి మంధాన భారత సాయుధ దళాల పట్ల తన గౌరవాన్ని, కృతజ్ఞతను హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు. ప్రస్తుతం శ్రీలంకలో దక్షిణాఫ్రికా, ఆతిథ్య జట్టు శ్రీలంకతో జరుగుతున్న మహిళల వన్డే ట్రై–సిరీస్‌లో పాల్గొంటున్న ఆమె, భారత భద్రతా దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగాన్ని కొనియాడుతూ, "మేము మీతో నిలబడతాము" అనే సందేశంతో ఓ ప్రత్యేకమైన పోస్ట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆమె 28 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ, దేశం కోసం జీవితాలను అంకితం చేసే సైనికుల పట్ల ఆమె చూపించిన గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది.ఇటీవల భారత రక్షణ వ్యవస్థ, పాకిస్తాన్ వైమానిక దళాలు పౌర ప్రాంతాలపై దాడి చేయడానికి చేసిన ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకుంది. ఈ క్రమంలో సైన్యం చూపించిన చాకచక్యానికి దేశమంతా హర్షం వ్యక్తం చేస్తుండగా, క్రికెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న స్మృతి మంధాన కూడా తమ దేశ సైనికుల పట్ల తన మద్దతును, అభిమానం చూపిస్తూ గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె పోస్ట్‌లో "మన భారత సాయుధ దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగానికి సెల్యూట్" అంటూ ఉద్వేగభరితంగా పేర్కొన్నారు.క్రీడారంగంలో కూడా మంధాన మంచి ఫార్మ్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే ట్రై–సిరీస్‌లో ఆమె నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 148 పరుగులు చేసి 37 సగటుతో నిలిచారు. ఇటీవలి దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 51 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించిన కీలక ఆటగాడిగా నిలిచారు. ఈ విజయంతో భారత జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి చేరడంలో ఆమె పాత్ర ప్రముఖంగా నిలిచింది.మే 11, ఆదివారం నాడు ఈ ట్రై–సిరీస్ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఫైనల్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య తలపడి పోటీ నిర్వహించనుంది. కొలంబోలోని ప్రసిద్ధమైన ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది. మంధాన ప్రస్తుత ఫార్మ్ దృష్ట్యా, ఫైనల్‌లో ఆమె నుండి మంచి ప్రదర్శనను ఆశిస్తూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.ఈ విధంగా, దేశ భద్రత కోసం విశ్వాసంతో నిలిచిన భారత సైన్యాన్ని కీర్తిస్తూ, అదే సమయంలో భారత జట్టుకు విజయాలు అందిస్తూ మంధాన ఆటతో, ఆత్మీయతతో దేశభక్తిని చాటారు. ఆమె మాటలు, ప్రవర్తన స్ఫూర్తిదాయకంగా ఉండి, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలుస్తున్నాయి.

# మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్న బీసీసీఐ

## కెప్టెన్ రేసులో ముందంజలో గిల్ ?

ఐపీఎల్ 2025 సమయంలో రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. హిట్ మ్యాన్ సోషల్ మీడియాలో ఒక పోస్టును పంచుకోవడం ద్వారా తన రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారనేది ఇప్పుడు ఉన్న అతిపెద్ద ప్రశ్న. అయితే భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు. దీనిపై తాజాగా కీలక అప్‌డేట్ వచ్చింది.రోహిత్ శర్మ అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ పరిస్థితిలో ఇప్పుడు బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసుకోవాలి. క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నట్లు తెలిసింది. కొత్త కెప్టెన్‌ను ప్రకటించడానికి బీసీసీఐ మీడియా సమావేశాన్ని కూడా ప్లాన్ చేసింది. ఐపీఎల్ 2025 తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. అక్కడ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడతారు. ఈ పర్యటనలో భారత జట్టుకు కొత్త టెస్ట్ కెప్టెన్ రాబోతున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేసే ముందు కొత్త భారత టెస్ట్ కెప్టెన్‌ను ప్రకటిస్తారు.రోహిత్ శర్మ తర్వాత శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు నాయకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. గిల్ ఈ రేసులో ముందంజలో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా గురించి మాట్లాడుకుంటే.. బుమ్రా చాలా ముఖ్యమైన సిరీస్‌లు, టోర్నమెంట్లకు ముందు గాయం కారణంగా దూరమయ్యాడు. బుమ్రాకు తరచుగా గాయాల సమస్యలు ఉంటాయి. ఈ విషయంలో బుమ్రా కెప్టెన్సీ రేసులో చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్ అయ్యే రేసులో గిల్ పేరు ముందంజలో ఉంది. శుభ్‌మన్ గిల్ భారత్ తరఫున టెస్ట్, వన్డే మ్యాచ్‌లు నిరంతరం ఆడుతున్నాడు.మీడియా నివేదికల ప్రకారం.. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలని ఆలోచిస్తున్నాడు. దీని గురించి విరాట్ కోహ్లీ బీసీసీఐతో కూడా మాట్లాడాడు. కానీ బీసీసీఐ, జట్టు యాజమాన్యం కొంత సమయం తీసుకుని జాగ్రత్తగా ఆలోచించమని కోహ్లీకి సూచించినట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ జట్టుకు చాలా ముఖ్యమైన ఆటగాడు కావడంతో ఇంగ్లాండ్ పర్యటనకు జట్టుతో వెళ్లాలని జట్టు యాజమాన్యం కోరుకుంటోంది. విరాట్ కోహ్లీ ఇంతకు ముందు ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో చాలా పరుగులు చేశాడు.



# అమాయకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

## ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్

## భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర

## పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది

## ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఓవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘానిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఓవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.



# కాల్పుల విరమణ ఉల్లంఘనలో పాక్ రికార్డు

## ఏనాడూ ఒప్పందాలను పట్టించుకోని దాయాది ఉగ్రమూకలను ఉసిగొల్పుతూ...దాడులకు పాల్పడే నైజం

## తాజా కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటుందా అన్నదీ అనుమానమే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాక్ ఎప్పుడూ నమ్మదగిన శత్రువు కాదు. నిరంతరంగా పక్కలో బల్లెంలానే వ్యవహరించింది. అనేక యుద్ధాల్లో ఓడినా దానికి బుద్ధి రాలేదు. ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వడం అలవాటు చేసుకుంది. ఉగ్రవాదులను పెంచి పోషించి, భారత్‌లో మారణహోమం సృష్టించడం ఆనవాయితీగా పెట్టుకుంది. అయితే పహల్గామ్ ఊచకోత తరవాత భారత్ గట్టిగా సమాధానం ఇవ్వడంతో దెబ్బకు దయ్యం వదిలింది. అయితే ఉగ్రమూకలను పోషించకుండా పాక్ ఉంటుందా..అక్కడి సైన్యం ఉండనిస్తుందా అన్నదే సమస్య. అయితే ఏ మాత్రం ఉగ్రచర్యలకు దిగినా భారత్ మరోమారు సైనిక చర్యకు దిగడం ఖాయం. ఇదిపాక్‌కు కూడా తెలుసు. కాల్పుల విరమణలో ఇది ప్రధాన అంశం కానుంది. నిజానికి దీనిని పూర్తిస్థాయి యుద్ధానికి తీసుకుని వెళ్లి పాక్ భరతం పట్టాలని ప్రధాని మోడీ గట్టి పట్టుదలతో ఉన్నా అంతర్జాతీయంగా వచ్చి ఒత్తిళ్లకు తలొగ్గక తప్పలేదు. ఇకముందు కాశ్మీర్ లేదా భారత్‌లో ఎలాంటి ఉగ్ర చర్యలు జరిగినా అందుకు పాక్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇకపోతే కాల్పుల విరమణ జరిగినా భారత్ తీసుకున్న అష్టదిగ్బంధన చర్యలు మాత్రం యధావిధిగా కొనసాగే అవకాశం ఉంది. అందులో సింధూజలాల ఒప్పందం రద్దు, సిమ్లా ఒప్పందం రద్దు వంటివి ఉన్నాయి. భారత్, పాక్‌ల మధ్య1980 నుంచి ఉద్రిక్తతలు మొదలయ్యాయి. కాగా.. 2010 నుంచి 2020 సెప్టెంబర్ వరకు దాదాపు 11,572 సార్లు పాకిస్థాన్ సరిహద్దుల్లో శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ ఘటనల్లో దాదాపు 240 మంది భారతీయలు చనిపోయారు. 673 మంది పౌరులు, 594 మంది సైనికులు గాయపడ్డారు. 1972లో నియంత్రణ రేఖను నిర్ధరించిన అనంతరం సరిహద్దుల్లో దాదాపు 10ఏళ్ల పాటు– ఎటువంటి ఉద్రిక్తతలు జరగలేదు. 1980 నుంచి యుద్ధ ట్యాంకులతో గస్తీ జోరందుకోగా.. 1990లో కశ్మీర్ లో తిరుగుబాటు తారాస్థాయికి చేరుకునే నాటికి ఇరుదేశాలు పూర్తి బలగాలను మొహరించాయి. 2001లో భారత్ తన సరిహద్దు ప్రాంతంలో కంచె నిర్మించడం ప్రారంభించిన తర్వాత నియంత్రణ రేఖ వద్ద కాల్పులు తీవ్రతరం అయ్యాయి. 2003 తర్వాత ఇరుదేశాలు యుద్ధ ట్యాంకులను దాదాపు 5 ఏళ్లపాటు నిషేధించాయి. ఈ దేశాల మధ్య ఆ సమయంలో జరిగిన చర్చలు మంచి ఫలితాలను ఇచ్చాయి. అయితే ముంబయిలో 2008 ఉగ్రదాడుల తర్వాత శాంతి చర్చలకు తావు లేకుండా పోయాయి. క్రమంగా సరిహద్దుల్లో యుద్ధట్యాంకుల అలజడి పెరిగింది. 2013లో అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వద్ద ఉల్లంఘనలు ఎక్కువయ్యాయి. ప్రతి ఏడాది అవి గణనీయంగా పెరుగుతున్నాయి. 2017లో భారత్ 1,970 సార్లు ఉల్లంఘనలకు పాల్పడిందని పాకిస్థాన్ ఆరోపించింది. 2018లో పాకిస్థాన్ 936 సార్లు కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు– పొడిచిందని భారత్ ఆరోపించింది. ఆనాటికి 15 ఏళ్లలోనే ఆల్ టైమ్ రికార్డది. 2018 మే నెలలో జమ్ముకశ్మీర్ లో.. భారత్ నాన్ ఇనీషియేషన్ ఆఫ్ కాంబాట్ ఆపరేషన్లను ప్రకటించింది. దీన్నే రంజాన్ కాల్పుల విరమణ అంటారు. ఇది 2003లో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి కొనసాగింపు. అయితే కాలక్రమేణ ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు దెబ్బతిని.. 2019, 2020లో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. అఇప్పటి నుంచి కూడా 2025 వరకు పాకిస్థాన్ వరుసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ వస్తోంది. తాజాగా సరిహద్దుల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పౌరులపై కాల్పులకు తెగించింది. దీంతో ఇద్దరు జవాన్లు, 22మంది సామన్య పౌరులు మృతి చెందారు. ఈ క్రమంలో అమెరికా మధ్యవర్తిత్వంలో ఈ ఒప్పందం ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com













# భరతమాత నుదిటిపై విజయ సిందూరం

దేశ సరిహద్దుల్లో క్షిపణుల శబ్దాలు హోరెత్తుతున్నాయి. శత్రుసైనికుల గుండెలు భయంతో ఠారెత్తుతున్నాయి. భారత జవాన్ల వీరోచిత పోరాట పటిమకు ఆసేతుహిమాచలం ప్రశంసలు మిన్నంటుతున్నాయి. దాయాదుల దాష్టికానికి బుల్లెట్లతోనే సక్రమమైన సమాధానమిస్తున్న భారత సైన్య పరాక్రమానికి వందకోట్ల భారతీయులు జేజేలు పలుకుతున్నారు. జై జవాన్ అంటూ నినదిస్తున్నారు. మరింత ధైర్యంగా ముందుకు సాగండి.. మీ వెంట మేమున్నామంటూ పోస్టులు పెడుతూ ఉత్తేజపరుస్తున్నారు. భారత సైనికులకు సెల్యూట్ చేస్తున్నారు. సినిమా సెలబ్రిటీలు సైతం మేమున్నామంటూ సోషల్ మీడియా ద్వారా భారత సైన్యానికి సంఘీభావం ప్రకటిస్తున్నారు.



# రొట్టె విరిగి నేతిలో పడిందా?

'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో నటిగా దేశానికి పరిచయమైంది శ్రీనిధి శెట్టి. ఆ తర్వాత అవకాశాలు కూడా ఈ కన్నడ కస్తూరిని బాగానే వరించాయి. కానీ శ్రీనిధి మాత్రం వచ్చిన ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకోలేదు. నచ్చిన సినిమాకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నది. ఈ క్రమంలోనే చియాన్ విక్రమ్‌తో 'కోబ్రా' సినిమాలో నటించిందీ అందాలభామ. అయితే ఆ సినిమా తనకు చేదు అనుభవాన్నే మిగిల్చింది. అయితే.. రీసెంట్‌గా వచ్చిన 'హిట్ 3'తో మళ్లీ భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నది శ్రీనిధి శెట్టి.ఇదిలావుంటే.. ప్రస్తుతం ఫిల్మ్ సర్కిల్స్‌లో శ్రీనిధి శెట్టికి సంబంధించిన ఓ వార్త బలంగా వినిపిస్తున్నది. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించనున్న పాన్ ఇండియా సినిమాలో కథానాయికగా శ్రీనిధి శెట్టి ఎంపికైందనేది ఈ వార్త సారాంశం. ఈ కథలో ముగ్గురు కథానాయికలకు చోటున్నదట. అందులో మెయిన్ హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టిని ఎంపిక చేసినట్టు సమాచారం. ఇదే గనుక నిజమైతే ఈ అందాలభామ రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే.






# హారర్ చిత్రంతో హాలీవుడ్‌లోకి కంగనా రనౌత్ ఎంట్రీ

లాస్ ఏంజిల్స్ : హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది కంగనా రనౌత్ ఓ హారర్ ఫిల్మ్‌లో ఆమె నటిస్తోంది. బ్లెస్డ్ బీ ద ఈవిల్ చిత్రంలో కంగనా నటించనున్నది. తనూ వెడ్స్ మనూ, ఫ్యాషన్, క్వీన్, తలైవీ లాంటి చిత్రాల్లో నటించిన బాలీవుడ్ క్వీన్ ఇప్పుడు హాలీవుడ్‌లో తన పర్ఫార్మెన్స్ ఇవ్వనున్నది. స్కార్లెట్ రోజ స్టాలోన్‌తో కలిసి కంగనా ఆ చిత్రంలో తన పాత్రను పోషించనున్నది. యాక్షన్ హీరో సూపర్ స్టార్ సిల్వెస్టర్ స్టాలోన్ కుమార్తె స్కార్లెట్ రోజ్ స్టాలోన్.ఈ ఫిల్మ్‌లో టీన్ వోల్ఫ్ నటుడు టైలర్ పోసే కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనురాగ్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. స్క్రీన్ ప్లే గాథ తివారీ. ఈ చిత్రాన్ని ఇద్దరు కలిసి ప్రొడ్యూస్ చేయనున్నారు. హారర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఈ వేసవిలోనే షూటింగ్ ప్రారంభంకానున్నది. విదేశీ చిత్రాలపై 100 శాతం పన్ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ఈ చిత్రాన్ని అమెరికాలనే షూట్ చేయనున్నారు.

# జాక్వెలిన్‌తో కలిసి చిందులేసిన శిఖర్ ధావన్.. వైరలవుతోన్న ఆల్బమ్

టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తాజాగా బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌తో కలిసి ఒక ప్రత్యేక మ్యూజిక్ వీడియోలో సందడి చేశారు. వీరిద్దరూ కలిసి నటించిన 'బెసోస్' అనే ఆల్బమ్ మే 8, 2025న విడుదల కాగా.. ఈ వీడియోలో ధావన్ ఇదివరకు చూడని సరికొత్త లుక్‌లో కనిపించారు. ఈ పాట ఒక ఉత్సాహభరితమైన, ఎనర్జిటిక్ మెలోడీతో ఉంది.. ఇందులో శిఖర్ ధావన్ మరియు జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కలిసి డ్యాన్స్ చేశారు. ఈ వీడియో ద్వారా ధావన్‌లోని మరో కోణాన్ని అభిమానులు ఆస్వాదిస్తున్నారు. గతంలో ధావన్ 'డబుల్ ఎక్స్‌ఎల్' సినిమాలో అతిథి పాత్రలో కనిపించినప్పటికీ, 'బెసోస్' మ్యూజిక్ వీడియోలో పూర్తి స్థాయిలో నటించడం ఇదే మొదటిసారి.




# వసూళ్లలో కొంత భాగం సైనికుల సహాయనిధికి అందిస్తాం

'ఓవైపు మన సైనికులు దేశంకోసం పోరాడుతుంటే.. సినిమా సెలబ్రేషన్స్ చేసుకోవడం సరికాదు. అందుకే కేవలం ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పుకోడానికి మాత్రమే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం. మన సైనికులకు సపోర్ట్‌గా నిలవడమే కాకుండా, ఈ సినిమాకు వచ్చే వసూళ్లలో కొంత భాగం సైనికుల సహాయనిధికి అందజేయనున్నాం.' అని అల్లు అరవింద్ తెలిపారు. ఆయన సమర్పణలో శ్రీవిష్ణు కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'సింగిల్'. కేతిక శర్మ, ఇవానా కథానాయికలు. కార్తీక్‌రాజు దర్శకుడు. విద్య కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మాతలు. శుక్రవారం సినిమా విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో అల్లు అరవింద్ మాట్లాడారు. ఇంకా చెబుతూ 'ఉద్రిక్తతల నడుమ ఈ మూవీని విడుదల చేయడం కరెక్ట్ కాదేమోనని ముందు సందేహించాం. సినిమాకోసం వందలమంది పనిచేస్తారు. థియేటర్లపై వందల కుటుంబాలు ఆధారపడి ఉంటాయి. అందుకే తప్పుగా అర్థం చేసుకోరనే నమ్మకంతో సినిమాను విడుదల చేశాం. థియేటర్లలో ఆడియన్స్ రియాక్షన్స్ చూస్తే చాలా సంతోషంగా అనిపించింది. శ్రీవిష్ణు, వెన్నెలకిశోర్ అద్భుతంగా అలరించారు. ఇద్దరు హీరోయిన్లు చక్కగా నటించారు. అందరూ మెచ్చేలా సినిమాను తీసిన దర్శకుడికి అభినందనలు.' అని అల్లు అరవింద్ అన్నారు. ఇంకా హీరో శ్రీవిష్ణు, వెన్నెల కిశోర్, డైరెక్టర్ కార్తీక్‌రాజు, కేతిక శర్మ, ఇవానా, నిర్మాత విద్య కొప్పినీడి కూడా మాట్లాడారు.

# తల్లులకు వందనం



## నేడు మదర్స్ డే సందర్భంగా

## ఓ మాతృమూర్తిపై ప్రత్యేకం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తను డాక్టర్ కాలేక పోయిన తన ముగ్గురు సంతానాన్ని డాక్టర్లు చేసిన మాతృమూర్తి ఆశయ సాధనపై మదర్స్ డే నాడు వెలుగు చూసింది. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం నివాసి అయిన రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ గులాం సుభాని సతీమణి మహిముదా బేగం చదువుకున్న సమయంలో డాక్టర్ కావాలనుకున్నారు. తన నల్గురు సంతానంలో అందరికీ ఉన్నత చదువులు చదించుకుని, అందులో ఒకరిని ఎఫ్సిఐ అసిస్టెంట్ మేనేజర్, ముగ్గురు ప్రభుత్వ డాక్టర్లు అయ్యారు. ఆమె కన్న కల నిజం చేసుకున్నారు. పెద్ద కుమారుడు షేక్ లతీఫ్ నాచారం ప్రభుత్వ ఆసుపత్రిలోడాక్టరుగా, రెండో కుమారుడు షేక్ గులాం ఫరీద్ ఎఫ్సిఐలో అసిస్టెంట్ మేనేజర్, మూడో కుమారుడు షేక్ మోయిజ్ మిర్యాలగూడ మండలం ఆలగడప పీహెచ్సీ ప్రభుత్వ డాక్టర్, వసీమా తబస్సుం కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేస్తున్నారు. వారు తమ మాతృమూర్తి తమ ఎదుగులకు చేసిన కృషిని శ్లాఘిస్తున్నారు.

# ఉత్తమ ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు








## 8 మంది సీనియర్ ఉర్దూ జర్నలిస్టులకు ప్రధానం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంస్థ అయిన ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఈ రోజు బషీర్ బాగ్, హైదరాబాద్ లోని యూనియన్ కార్యాలయ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేసింది. సుప్రసిద్ధ హైదరాబాది ఉర్దూ పాత్రికేయులు ఫైజ్ మహ్మద్ అజ్గర్, తబస్సుమ్ ఫరీది, హబీబ్ అలీ జిలాని, రహీంల పేరిట ఈ స్మారక అవార్డులను 8 మంది సీనియర్ ఉర్దూ జర్నలిస్టులకు ప్రధానం చేసింది. ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎం.ఏ. మాజీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు 150మంది ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అతివల పోటీలు





## జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం

## 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన

## ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్





**హైదరాబాద్,**

నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 11 మే 2025 పేజీలు : 8

## పిఆర్టియు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




వార్త 8లో

## భూసేకరణ ప్రక్రియను
# పూర్తి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో




## నేడు సిపిఐ ఆకునూరు గ్రామ శాఖ మహాసభ

వార్త 8లో




## భారత జవాన్‌లకు అండగా ఉంటాము ...

వార్త 8లో

## నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు ఒక నెల జీతం విరాళం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

వార్త 2లో



## టియుఎఫ్ఐడిసి పనులు
# వేగవంతం చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కార్పొరేటర్ చామకూరి

వార్త 8లో

# భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనీ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద భూసేకరణ పూర్తయినందున తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. నెల్లికల్ లిఫ్టు ఇరిగేషన్ కు సంబంధించి పిఎన్ పూర్తయినందున బిల్లుల చెల్లింపును, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ పేపర్ నోటిఫికేషన్ ఇదివరకే జారీ చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన చెల్లింపులు చేయాల్సి ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలపై సైతం ఈ సందర్భంగా సమీక్షించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నిడమనూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నిడమనూరు ట్యాంకుకు ఓటి ద్వారా నీళ్లు నింపేందుకు ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి దున్నపోతులగండి, బొత్తలపాలెం, వీర్లపాలెం భూసేకరణ తో పాటు, రెండు లిఫ్టులకు ఇది వరకే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినందున తదుపరి ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కుందూరు జయవీర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాలలో పెండింగ్లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనులను, భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్ ఎస్ఈ మల్లికార్జున్, ఈఈ కరుణాకర్, డిఈ కేశవ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# టియుఎఫ్ఐడిసి పనులు వేగవంతం చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన టియుఎఫ్ఐడిసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులపై సమీక్షించారు.ముందుగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలో షాదీఖానకు ఎంపికచేసిన స్థలాన్ని, తడకమళ్ళ జంక్షన్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం సమీక్షిస్తూ షాదీఖాన పనులు మొదలుపెట్టాలని, అయితే ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోనందున పక్కనే ఉన్న స్థలాన్ని సేకరించేందుకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. తడకమళ్ళ



జంక్షన్ లో నిర్మాణాల వల్ల ట్రాఫిక్ కు అంతరాయంతో పాటు,ట్రాఫిక్ జామ్ అవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాటిని సరి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే పట్టణంలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రతిపాదిస్తే రోడ్లు భవనాల శాఖ ద్వారా సరి చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగో వార్డ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ 6 ఎకరాలలో ఉన్నందున అది సరిపోనందున పట్టణానికి దూరంగా స్థలాన్ని గుర్తించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో నలుగురు శానిటేషన్ కార్మికులను ఇండోర్ పంపేందుకు సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో టెండర్ల జారీ, కోర్టు కేసుల పరిష్కారం, తదితర అంశాలపై సమీక్షించారు. మున్సిపల్ కార్మికులు తాగునీరు, పారిశుద్ధ్యంతో పాటు అన్ని రకాల విధులు నిర్వర్తించాలని, అన్ని పనుల నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచే విషయంపై లేఖ రాయాలని అన్నారు. పట్టణంలో బ్లాక్ స్పాట్లను రోడ్డు భద్రత కింద సరిచేసేందుకు ప్రతి పాదనాలను పంపించాలన్నారు. కోర్టు కేసులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రెఫర్ చేయాలని చెప్పారు. ఆర్ అండ్ బి ఫ్లైఓవర్ సమస్యలు ఆర్ అండ్ బి ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశా నికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ ,స్థానిక తహసిల్దార్ లచ్చిరామ్,తదితరులు హాజరయ్యారు.



# నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు ఒక నెల జీతం విరాళం

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

**శాలిగౌరారం మే 10 అక్షిత న్యూస్ :**

భారత ప్రజల రక్షణ కొరకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడుతూ దాయాది దేశం పాకిస్థాన్ చేస్తున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఉగ్ర స్థావరాలపై విరుచుకపడుతున్న భారత త్రివిధ దళాలకు మద్దతు తెలుపుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన ఒక నెల వేతనం ను నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు ఒక నెల వేతనాన్ని విరాళంగా కాంగ్రెస్ నాయకులు ఇవ్వాలని సూచించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి తన విరాళాన్ని ప్రకటించి తోటి లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు కూడా తమ విరాళాలను అందించాలని అభ్యర్థించారు. దేశ ఐక్యతకు, సమగ్రతకు మనమంతా కలిసి ముందుకు సాగాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఐకెపిలతో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, మే 10 అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు రబీ సీజన్ ఐకెపి ధాన్యం కేంద్రాల ద్వారా సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసినట్టు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 5.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యమని ఇంకా లక్షన్నర టన్నులు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. సుమారు 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని, రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.




అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ఐకెపి ధాన్యం కస్టమ్ రైస్ మిల్లింగ్ (సిఎంఆర్) 98 శాతం పూర్తి అయ్యిందని, 2 శాతం మాత్రమే మిగిలి ఉందని ఆయన తెలిపారు. సిఎంఆర్ బియ్యం పౌరసరఫరాల శాఖ దిగుమతి చేసుకుందని ఆయన తెలిపారు.

# ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ

## సంధి ప్రేలాణలను నమ్మొద్దంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి..**

పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది. ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమిన చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్థానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు. ఉగ్రవాదులను రెచ్చగొట్టి భారత్‌పై ఉసిగొల్పుతున్న పాకిస్థానే ఈ విషయంలో వెనక్కి తగ్గక పోవడం వెనక ఆర్మీ ప్రోద్బలం ఉందన్నారు. గతంలో భారత్‌తో పెట్టుకుని తూర్పు పాకిస్థాన్ గా ఉన్న బంగ్లాదేశ్ను కోల్పోయింది. కార్గిల్ విషయంలో ఎదురుదెబ్బ చూసింది. ఆర్థికంగానూ నష్టపోయింది. ఇప్పుడూ అదే ధోరణిని కనబరిస్తే పీఓకేను స్వాధీనం చేసుకోవడానికి భారత్ ఏమాత్రం వెనుకాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు పాక్ బలోచిస్థాన్ రూపంలో తిరుగుబాటు- ఎదుర్కొంటోంది. ఏ క్షణంలోనైనా బలోచిస్థాన్ విముక్తి జరగొచ్చు. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తోనూ గొడవలు ఉన్నాయని అంటున్నారు. భారత్‌తో నేరుగా తలపడలేని పాకిస్థాన్ ఓ వైపు ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేస్తోందని హెచ్చరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పాక్‌ను దనుమాడాలని కూడా సూచిస్తున్నారు.



# భారత్ దాడితో పాక్‌లో వణుకు

## సైనిక దాడి ఆపితే మేమూ దిగివస్తాం

## పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి

**ఇస్లామాబాద్, అక్షిత ప్రతినిధి..**

భారత్ తమపై దాడి చేస్తే ఎదురుదాడికి దిగుతామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాక్ ఇప్పుడు మాట మార్చేసింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దర్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడులు ఆపితే తాము ఆపుతామని ఇషాక్ దర్ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రక్తతల నేపథ్యంలో తాము తగ్గింపునకు సిద్ధంగా ఉన్నామని, అయిత భారత్ దాడులు ఆపితే తాము తగ్గుతామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికాకు స్పష్టం చేశామని వివరించారు. ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి కుదేలవ్వడం, ప్రజల పరిస్థితులు అధ్వానంగా మారే ప్రమాదం ఉండడంతో.. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూదిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం రాత్రి నుంచి పాక్ భారత సరిహద్దు ప్రాంతాల్లో



దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల పైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నిం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. శనివారం మరోసారి జమ్మూ, ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించగా భారత సైనికులు వాటిని కూల్చివేశారు.

# అణగారిన కులాలు పాలకులు కావడం పి.వి . రావు ఆశయం..

## ..డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు.



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టం అమలాపురం నియోజకవర్గం లోని దేవగుప్తమ్ అనే చిన్న మాల వాడలో 1952 మే 10తేదిన పోతుల నాయుడు దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన పి వి రావ్ మొదటి నుండి అంబేద్కర్ భావజాలం తోనే పెరిగాడు, తాను ఉన్నత విద్య ను చదువుకున్న సమయం లోనే అయన బాబాసాహెబ్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా పార్టీ కి అనుబంధం ఉన్న విద్యార్థి సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు గా పనిచేసారు. తదంతరం ఉద్యోగ రీత్యా హైదరాబాద్ చింతల్ బస్తి లో ఉంటూ ఆ ప్రాంతం లో అంబేద్కర్ సిధాంతాన్ని బోదించారు. ఆ తరువాత అంబేద్కర్ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు గా కూడా అయన సేవాలాందించారు. చేయని తప్పు కు పాలకులు మాల లను దోషులుగా సమాజానికి చూపిస్తుంటే తట్టుకోలేక తనకి ఇష్టం లేకపోయినా పాలకులు చేస్తున్న మోసాలు ప్రశ్నించే వేదిక కావాలి అని మాల మహానాడు స్థాపించారు. దండోరా నాయకులు మాల లను గుపుత్స కరంగా గోడల మీద రాసిన సరే అయన ఏనాడూ మాదిగ సోదరులను అసభ్యంగా మాట్లాడలేదు. అంతే గాక మనకు కావాల్సింది రాజకీయ అధికారం మనం కలిసుంటే వస్తుంది వచ్చిన తరువాత మంద కృష్ణ నిన్ను ముఖ్యమంత్రి ని చేయడానికి బీసీ నాయకులు అర్ కృష్ణయ్య ను ఒప్పించి అధికారం పొందూదామని వందల సార్లు పి వి రావ్ అడిగారు కానీ మందకృష్ణ ఒప్పుకోలేదు. అడుక్కోవడానికి ఇష్టపడ్డాడు. అందుకే అనగారిన ప్రజలు పాలకులు కావడమే లక్ష్యం. అదే లక్ష్యం తో అయన శిష్యుడు గా అయన చూపిన దారిలో ప్రయాణం చేస్తున్నానని పబ్బతి పేర్కొన్నారు. ఈ రోజు హైదరాబాద్, హైదరుగుడా ఎన్ ఎస్ ఎస్ లో పబ్బతి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో పి వి రావ్ 73 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. నేసనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షులు మన్నే శ్రీధర్ రావ్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రాజేష్ మాల మహానాడు నాయకులు తలారి సురేష్, బి వీరన్న, శంకర్, ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్. గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్యశ్రీకి అభినందనల వెల్లువ

## సత్కరించిన భార్గవ్ దంపతులు



**మిర్యాలగూడ మే 10 అక్షిత ప్రతినిధి :**

సెంట్రల్ బ్యూరో అఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఎస్ఐగా ఎంపికైన సన్నిధి సౌమ్యశ్రీని మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి వారి నివాసంలో శనివారం శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామపంచాయతీ నుండి కేంద్ర విచారణ సంస్ (సిబిఐ) అధికారిగా ఎంపికైన తొలి మహిళగా సౌమ్యశ్రీ చరిత్ర సృష్టించారన్నారు మిర్యాలగూడకు చెందిన విద్యార్థిని ఈ స్థాయికి ఎదగడం పట్ల భార్గవ్, నాగలక్ష్మి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సౌమ్యశ్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా, ఆనందంగా కొనసాగాలని మనస్పూర్తిగా కోరారు.

# వీర మరణం పొందిన మురళీ నాయక్‌కు జోహార్లు

**మిర్యాలగూడ మే 10 అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ వీర మరణం పొందిన గోరంట్ల మండలం గడ్డం తండా గ్రామపంచాయతీ లోని కల్లి తండాకి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ఎం. మురళీ నాయక్ కు శనివారం రాత్రి మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మహాత్మాగాంధీ విగ్రహం అక్కడ నుండి ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు కొవ్వతుల ర్యాలీ నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులు పి.రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, డి.స్కైల్యాబ్ నాయక్, నూకల వేణుగోపాల్రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిలుకూరు బాలు, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ఎంఏ. సలీం, ఆరిఫ్, బెజ్జం సాయి, కొమ్ము శ్రీనివాస్, ఆర్కే, ఉబ్బపల్లి కాశయ్య, షేక్ అజహరుద్దీన్, ఎండి. మోయిజ్, అబ్దుల్లా, డి.రవితేజ, నాగునాయక్, బల్లురి శ్రీనివాస్, పి.వెంకన్న, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు జడ్పీటీసీలు కౌన్సిలర్స్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్, ఎన్ఎస్ యుఐ, ఐఎన్టియు నాయకులు కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# నాగజాతి అనబడే దళిత మూలాల ప్రస్తావనే నాగస్వర్వం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నాగజాతి అనబడే దళిత మూలాలను ప్రస్తావిస్తూ కోయి కోటేశ్వరరావు రాసిన నాగస్వరం కవితాసంపుట్టి ఆవిష్కరణ సభ భాషవ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో పగిడిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య నూ ఇరా విద్యాసంస్థల అధినేత ఐ వి రమణారావు తదితరులు పాల్గొని ప్రపంగించారు.కవిగా కోయి కోటేశ్వరావు ఈవిలాసం వైటిలో దళిత బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్య పరిచేదే కవిత్వమని ఆయన కవిత్వం ద్వారా దళిత జాతిని సమాజానికి ఉపయోగపడాలన్నారు. కోటేశ్వర్రావును అభినందించారు.ప్రస్తుత సమాజానికి ఇటువంటి కవిత్వమే కావాలని వక్తలు ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో నాంపాషా కిన్నెర వెంకటేశ్వర్లు కాకి భాస్కర్ కొపినెట్టి సురేష్ కళాకారులు జాన్ పాగి వెంకన్న తదితరులు పాల్లన్నారు.



# పోరెడ్డి వెంకట్ రెడ్డికి మాతృ వియోగం

## రంగమ్మ మృతదేహానికినివాళు లర్పించిన ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

–బిఎల్ఆర్, కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు శనివారం మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెం గ్రామంలోని పోరెడ్డి రంగమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, పోరెడ్డి నర్సిరెడ్డి పోరెడ్డి గజేంద్ర రెడ్డి లను పరామర్శించారు. ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాలి కాంతరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు జూలకంటి సైదిరెడ్డి, పాములపాడ్ తాజా మాజీ ఎంపిటిసి యాతం కలింగారెడ్డి,నరేందర్ , జానయ్య, అక్కయ్య, వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి, చింతకాయల సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పోరెడ్డి రంగమ్మ మృతదేహానికి బిఆర్ఎస్ నాయకులు ఇంజం శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి, బిసిసంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు తమ్మడబోయిన అర్జున్, పోరెడ్డి వెంకట్ రెడ్డి, దుర్గారెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు పోరెడ్డి వెంకట్ రెడ్డి మాతృ మూర్తి పోరెడ్డి రంగమ్మ(75) మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ, నాగార్జున సాగర్ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

# సంగమేశ్వర సిరామిక్స్ టైల్స్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 6 వ డివిజన్ లోని ఖానాపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సంగమేశ్వర సిరామిక్స్ టైల్స్ షాపు ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ షాప్ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 13వ తేదీన వడ్డేపల్లి లో జరిగే సిపిఐ పార్టీ 15వ మహాసభను జయప్రదం చేయండి

## – మండలసహాయ కార్యదర్శి ఊరుపాక వెంకటయ్య

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ నాంపల్లి మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఊరుపాక వెంకటయ్య మాట్లాడుతూ ఈనెల మే 13 వ తారీకున భారత కమ్యూనిస్టు పార్టీ 15వ మండల మహాసభ వడ్డేపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జాతీయ సభ్యులు కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఉజ్జిని యాదగిరిరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్. అంజయ్య చారి హాజరవుతారు వడ్డేపల్లి లో జరిగే మహాసభను మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాసభను జయప్రదం చేయగలరని కోరారు.




# కర్ణాటక రాష్ట్రంలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డ

## –హోమియోపతిక్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కర్ణాటక పరిధిలో బెల్గాం నగరంలో గల ఏఎం షేక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ పీజీ పరిశోధన సెంటర్ లో బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ (బిహెచ్ఎంఎస్) అండర్ గ్రాడ్యుయేషన్ లో అత్యధిక మార్కులు సాధించి నెంబర్ వన్ ర్యాంకును ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత సాధించారు. హోమియోపతిక్ మెడిసిన్ లో టాపర్ గా నిలిచినందుకుగాను గోల్డ్ మెడల్ తో పాటు ప్రతిష్టాత్మక డాక్టర్ బత్రాస్ స్కాలర్షిప్ కి ఎంపికైంది.ఈ సందర్భంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ హోమియోపతి డీన్ డాక్టర్ సహిదా ఎ శిరసాంగి చేతుల మీదుగా డిగ్రీ పట్టాను మరియు గోల్డ్ మెడల్ ను చరిత అందుకున్నారు.తుమ్మలపల్లి చరిత దివంగత తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు చిన్న కూతురు. ఈమె 2019 సంవత్సరంలో జాతీయ స్థాయిలో నీట్ ఎగ్జాం లో ర్యాంక్ సాధించి కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో బిహెచ్ఎంఎస్ కోర్సులో జాయిన్ అయింది. తుమ్మలపల్లి చరిత బెల్గాంలో అడ్మిషన్ తీసుకున్న కొద్ది



నెలలకే తండ్రి రామారావు అకస్మాత్తుగా మరణించారు. తండ్రి లేని బాధ నుంచి కోలుకొని తండ్రికిచ్చిన మాటను నిలుపుకొనుటకుగాను మనోధైర్యంతో చదివి అండర్ గ్రాడ్యుయేషన్ నాలుగు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం మొదటి ర్యాంకు సాధించింది.కాలేజీ చరిత్రలోనే మొదటిసారిగా కర్ణాటక రాష్ట్రం వారు కాకుండా వేరే రాష్ట్రం వాళ్ల మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించటం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా తుమ్మలపల్లి చరిత మాట్లాడుతూ మేము ఇద్దరం ఆడపిల్లలం అయినా కూడా నా తల్లి తండ్రి చదువులో మమ్మల్ని బాగా



ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండర్ గ్రాడ్యుయేషన్ లో మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించానని పీజీ పూర్తి చేసి నా తండ్రి కోరుకున్న విధంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంకు తో గోల్డ్ మెడల్ సాధించిన తుమ్మలపల్లి చరితను కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కాన్వకేషన్ కార్యక్రమంలో తల్లి విజయలక్ష్మి తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులను బెదిరిస్తూ దోపిడీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్..





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖ రుల సమావేశంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ నిందితులు అమాయక వ్యాపారులను బెదిరించి వారి ఆస్తులను దోచుకుంటున్నారని తెలిపారు.అరెస్టయిన వారు గయిని శ్రీకాంత్ (36),చింతకుంట శ్రీకాంత్ అలియాస్ నరసింహులు(41),షేక్ ఇమ్రాన్ ఖాన్(32),వాసం శ్రీకాంత్ (32) లు గా గుర్తించామని,వీరిలో గయిని శ్రీకాంత్ జైలు వార్డెన్గా,చింతకుంట శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్గా పనిచేస్తున్నట్లు తెలిపారు.మిగిలిన ఇద్దరిలో షేక్ ఇమ్రాన్ ఖాన్ డెలివరీ బాయ్గా,వాసం శ్రీకాంత్ పెయింటర్గా పనిచేస్తున్నారు.నవంబర్ 28, 2024న జరిగిన ఒక సంఘటనలో ఫిర్యాదుదారుడు బొల్లారంలోని ఐటీసీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి సిగరెట్లు సేకరించి తన ద్విచక్ర వాహనం పై వెళుతుండగా తెల్లాపూర్ గవర్నమెంట్ స్కూల్ వద్ద ఇద్దరు వ్యక్తులు అతన్ని అడ్డగించి తాము పోలీసులమని చెప్పి అతని వద్ద మత్తు పదార్థాలు ఉన్నాయని బెదిరించి అతని వద్ద ఉన్న సిగరెట్ల సంచులను,బైక్ తాళాలను లాక్కొని పారిపోయారన్నారు.ఆ సంచులలో క్లాసిక్ మిల్డ్స్,ఐస్ బరస్ట్,క్లాసిక్ కనెక్ట్,గోల్డ్ ఫ్లేక్ సిల్క్ కట్,వి, హెచ్,గోల్డ్ ఫ్లేక్ సోషల్,క్లాసిక్ వెర్వ్ మరియు క్లాసిక్ మెంతోల్ బ్రాండ్లకు చెందిన సిగరెట్ ప్యాకెట్లు ఉన్నాయన్నారు.బాధితుడి ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.ఈ క్రమంలో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి దోచుకున్న సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ ముఠా సైబరాబాద్ మరియు హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలలో దోపిడీలు పాల్పడినట్లు గుర్తించామన్నారు.

# ఘనంగా మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

## – హాజరైన పలువురు నేతలు



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పరిధిలో గల హాఫీజ్ పేట్ లోని ఆయన నివాసంలో బిజెపి శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, బంధువుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా ఓబిసి మోర్చ ప్రధానకార్యదర్శి సూర్ల శ్రీశైలం కురుమ,శేరిలింగంపల్లి మండల మరియు నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు. మాదాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ ల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, పార్థంది మాణిక్యరావు, విజయేందర్ సింగ్, కిష్టాపురం ప్రభాకర్, పత్తి భాషా శివ, వరప్రసాద్, డేవిడ్, సురేష్ ముదిరాజ్, నాయిని రత్నకుమార్, మహేష్, చోటారాం, జంగయ్య, సురేష్ కుమార్, ప్రేమారం, బి సురేష్, పప్పియ రామ్, లకాన్, ఘామారం రాకేష్ కుమార్, ప్రకాష్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల నాగమణి ఇటీవల క్యాన్సర్ కు గురై హైదరాబాద్ ఏం ఎన్ జె హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు ప్రద్యుమ్న చారి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ సంగయ్య ఉపేందర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ రీజియన్ గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశం

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 2025–26 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశము కొరకు 2024–25 విద్యా సంవత్సరము పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు తేదీ.15.మే.2025 మరియు బాలికలకు తేది. 16. మే.2025 న ఉదయం 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (%ఎ%బాలుర, మిర్యాలగూడ అవంతిపురం లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అట్టి కౌన్సిలింగ్ కు హాజరగు విద్యార్థినీ విద్యార్థులు .బదిలీ ధృవీకరణ పత్రము. . పదవ తరగతిలో సాధించిన మార్కుల మేమో 2024–25 స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్. కుల ధృవీకరణ పత్రము, . ఆదాయ ధృవీకరణ పత్రము 2024–25, గ్రామీణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.1,50,000– మరియు పట్టణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.2,00,000– కు మించరాదు. 6. ఆధార్ జిరాక్స్ మరియు స్పోర్ట్స్, అర్ఫాన్, పి హెచ్ సి ధృవీకరణ పత్రములు, 3 కలర్ ఫోటోలు, రెండు జతల నకలు కాపీలుతో హాజరు కాగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ రీజియన్ ఇ.బలరాం తెలిపారు. బాలుర కళాశాలలు మిర్యాలగూడ (అవంతిపురం, దామరచర్ల, పెద్దవూర, దేవర కొండ , హుజూర్ నగర్ మేళ్లచెరువు, మునుగోడు సంస్థాన్ నారాయణపూర్,బాలికల కళాశాలలు. కొండమల్లేపల్లి, దామరచర్ల ఆర్ జె సి మిర్యాలగూడ, దామరచర్ల, తుంగతుర్తి, చివ్వెంల కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి, ఎంఈసి మరియు ఏ అండ్ టి మరియు ఇసిటి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల యందు ప్రవేశం పొందగోరే బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు

# సీత రాముల బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి...

నంగునూర్ అక్షిత ప్రతినిధి:

నంగునూరు మండలంలో దేవుని నర్మెట గా ప్రసిద్ధి చెందిన నర్మెట లో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమీప సీతా రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మో త్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి నూతనంగా నిర్మించిన ద్వారాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకట రమణ చారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హరీశ్ రావుకు ఆలయ పూజారులు స్వాగతం చెప్పి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం హరీశ్ రావుకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హరీశ్ రావును సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడమే కాక, ఆలయం చుట్టూ ప్రహరీ గోడకు గ్రిల్స్ తో పాటు, ద్వారాలను స్వంత ఖర్చులతో నిర్మించిన ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ల బండి వెంకట రమణాచారి దంపతులను హరీశ్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో , బీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు సుశీల, మాజీ ఎంపీపీలు జాప శ్రీకాంత్ రెడ్డి, దువ్వల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు కూతురు రాజిరెడ్డి, పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్లపురం శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్,లు బీఆర్ఎస్వీ నాయకుడు నార్లపురం రామ్మోహన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తాడిచెట్టు నుండి పడిన కల్లుగీత కార్మికుని పరామర్శించిన...! జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్...!!

**జనగామ/ బచ్చన్నపేట/ బండ నాగారం, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామానికి చెందిన బత్తిని యాదగిరి తండ్రి భూమయ్య రోజు వారి వృత్తిలో భాగంగా బుధవారం రోజున సాయంత్రం 5 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాల్ జారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి సిద్దిపేట జిల్లా లోహిత్ సాయి హాస్పిటల్ కు ఆసుపత్రికి తీసుకుపోయారు. చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన ఇంటికి వచ్చిన బత్తిని యాదగిరిని శుక్రవారం రోజు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య కేజీకేఎస్.నాయకులు బత్తిని రవి, బత్తిని రాజలింగం, బత్తిని రాములు, వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పక్క బొక్కలు విరిగినయని మెడ కు తలకు నడుముకు బలమైన గాయాలు తగిలిన అని చెప్పారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ. రోజు రోజుకు ఎక్కడో ఒకచోట తాడి చెట్టు నుండి పడి మరణించడం అంగవైకల్యం కావడం దెబ్బలు తగలడం జరుగుతున్నది. ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ట్రైనింగు ఇచ్చి 4 నెలలు అవుతున్న పంపిణీ చేయడం లేదు పంపిణీ చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే అందరికీ అందించి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ. అలాగే



పెండింగ్ లో ఉన్న తాడి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని. జనగామ జిల్లా కేంద్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తులు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలని. అలాగే జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. వారితోపాటు కేజీకేఎస్. జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య, బైరగొని వెంకటయ్య, వనమైన వెంకటేష్ గౌడ్, బొమ్మన రాజయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు యాదండ్ల పరంధామ, పోతుగంటి కృష్ణమూర్తి, వారి కుటుంబ సభ్యులు బత్తిని ఉమారాణి, బత్తిని రాజకుమార్ ,సతీష్ కుమార్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ శక్తి తో... మహిళల సాధికారికత, బాలికల భద్రత... భరోసా...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మిషన్ శక్తి ద్వారా జిల్లాలోని బాల, బాలికలకు భద్రత, భరోసా కల్పించడంతోపాటు మహిళల సాధికారత కోసం వివిధ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ శాఖ ద్వారా మహిళలు సామాజిక,ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం కోసం... క్షేత్రస్థాయిలో మహిళా చైతన్యానికి..జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు (395) అవగాహన కార్యక్రమాలను చేపట్టి.. తద్వారా జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులకు గాను మొత్తం (31,247) మందికి మహిళా సాధికారతకు కావల్సిన అన్ని ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించామన్నారు. అలాగే బాల బాలికల సంరక్షణ, అభివృద్ధి, రక్షణ కోసం వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాలికలు ఉపయోగించిన శానిటరీ నాప్కిన్స్ ని చెత్త డబ్బాల్లో వేయటం వల్ల నాప్కిన్లోని ప్రమాదకరమైన రసాయనాల కారణంగా ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండ..ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికల కోసం ఇన్సినరేటర్ల ను జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఏర్పాటు చేశామన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ( డి హెచ్ ఈ డబ్ల్యూ) నిర్వహించిన బేటీ బచావో – బేటీ పడావో ( బి బి బి పి) కార్యక్రమం కింద జిల్లాలోని (12) కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ కళాశాలలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఎస్టీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం రుతుక్రమ సంరక్షణకు శానిటరీ నాప్కిన్ లను దహనం చేసే ఇన్సినరేటర్ (దహన యంత్రం) లను ఏర్పాటు చేసామన్నారు అంతే కాకుండా... బాలికల భద్రత, రక్షణ, రుతుచక్ర పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం, తదితర అంశాల పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యంత జాగ్రత్తగా వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

### ఇన్సినరేటర్ మాకు చాలా ఉపయోగకరం...

ఈ శానిటరీ నాప్కిన్స్ దహన యంత్రాన్ని మేము బాగా ఉపయోగించుకుంటున్నాం. ఒకప్పుడు వాడిన నాప్కిన్ లను చెత్త డబ్బాల్లో వేసేవాళ్ళం. దాంతో దుర్వాసన వచ్చేది. కానీ ఇప్పుడు



ఈ యంత్రాన్ని వినియోగించుకుంటూ ఆరోగ్యవంతంగా ఉన్నాం.సీహెచ్. వినిత, 9వ తరగతి విద్యార్థిని, కేజీబీవీ, లింగాల ఘనపురంసురక్షితంగా ఉంటున్నాం...ఈ ఇన్సినేరేటర్ వాడకంతో మాకు ఎలాంటి ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా సురక్షితంగా ఉంటున్నాం.ఏ. తేజ శ్రీ, 9వ తరగతి విద్యార్థిని, కేజీబీవీ, పాలకుర్తిజిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు... విద్యార్థినులు ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ అందులో వేసి కాల్చడం జరుగుతుందని... దీంతో పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని... వీటిని ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన కలెక్టర్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**




ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటలో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్స్, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.కుడా ఆధ్వర్యంలోదామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువు ను ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా పైడిపల్లి లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సిపిఐ ఆకునూరు గ్రామ శాఖ మహాసభ

**చేర్యాల, అక్షిత ప్రతిని:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆకునూరు గ్రామ శాఖ 6వ మహాసభ నేడు ఆదివారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తెలిపారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం, భవిష్యత్తులో పార్టీ ప్రజాసంఘాల సంస్థ గత నిర్మాణం కోసం రాబోయే భవిష్యత్తులో పార్టీ బలోపేత మే దిశగా ఈ గ్రామ మహాసభ దోదపడుతుందని తెలిపారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహా సభకు సిపిఐ, ఏఐటీయూసీ కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, రాములు, మల్లేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారత జవాన్ లకు అండగా ఉంటాము ...

## – మద్దతుగా ర్యాలీ, సంఘీభావం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

భారత్ – పాక్ ల మధ్య నెలకొన్న యుద్ధం తో పాక్ చేస్తున్న దుశ్చర్యలపై భారత ప్రజలు తీవ్ర ఆగ్రావేశాలతో రగిలిపోతున్నారనీ, భారత జవాన్లకు తాము అండగా ఉంటామని బి ఓ ఐ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం రోజు మాదాపూర్ లోని బిఏఐ కార్యాలయం ఆవరణలో బిఏఐ ప్రతినిధులు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారత్ కు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఏఐ హైదరాబాద్ ఛైర్మెన్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని, భరత్ ను నేరుగా ఎదుర్కొనే దమ్ము లేక పాకిస్తాన్ భారత దేశంలో హిందూ, ముస్లిం ల మధ్య అంతర్గత గొడవలు సృష్టించాలని కాల్పులకు తెగబడ్డారని తెలిపారు. కాల్పులు ఉగ్రవాద చర్యగా భావిస్తు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఎన్ని శక్తులు వచ్చిన భరత దేశం ఐక్యత ముందు ఏవి పనిచేయవని, ప్రజలందరూ కూడా సైనికులకు అండగా నిలబడాలని, అందుకు ఉడతా భక్తిగా తాను రోజు 150 రూపాయలను జవాన్ల నిదికి పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం కాల్పుల్లో వీర మరణం పొందిన భారత జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఏఐ మాజీ అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, శీనయ్య, ఉపాధ్యక్షుడు డి వి ఎన్ రెడ్డి, టిఏ రాష్ట్ర ఛైర్మెన్ వి. సురేందర్,మాజీ ట్రస్టీ సచ్చిదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం 19 వ డివిజన్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం19వ డివిజన్ లో అసిస్టెంట్ కమిషనర్ 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి ఖాళీ ప్రదేశంలలో నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శంకర్ జవాన్ నాగరాజు దుర్గ పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరి కోటి భాస్కర్ అక్కడ ఉన్న పబ్లిక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యపై ఖమ్మం జిల్లా పిఆర్టియు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



విదేశీ విద్యపై ఖమ్మం జిల్లా పిఆర్టియు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.సుమారుగా 30 దేశాలలో విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలు వివిధ దేశాల యూనివర్సిటీస్ ల లో అడ్మిషన్ స్కాలర్షిప్ పొందే విధానం అర్హతలు తదితర విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విదేశాలలో విద్యావకాశాలు ఎలా ఉన్నాయి వీసా ప్రాసెస్ బ్యాంక్ లోన్ ప్రాసెస్ వివిధ రకాల వీసాలు అడ్మిషన్ పొందే విధానం తదితర విషయాల పై విద్యార్దులకు తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.ఢిల్లీ కే ఎన్ ఎన్ హైదరాబాద్ రాజ్ అబ్రాడ్ కన్సల్టెన్సీ వారి సౌజన్యం తో ఎల్సిడి ప్రొజెక్టర్ ద్వారా సమగ్రంగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లోరాజ్ ఏబ్రాడ్ స్టడీ కన్సల్టెన్సీ అధినేత రాజు చెన్న రస్సల్స్ రవి వారి కన్సల్టెన్సీ సేవలు గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రంగారావు విజయ అమృత్ కుమార్ రాయల్ నరసింహారావు కట్ట శేఖర్రావు జి సుజాత గుడిపూడి శ్రీనివాస్ రమేష్ గోపాలకృష్ణ ప్రభాకర్ రెడ్డి సాదు లక్ష్మణరావు సీతారామయ్య పి కొండలరావు కొంగర పురుషోత్తం సాంబశివరావు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద మత విద్వేశాలు రగిల్చే కుట్రలను తిప్పికొట్టాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ మే 10 అక్షిత ప్రతినిధి :**

మతవిద్వేషాలు రగిల్చే ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండో–పాక్ యుద్ధం వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతుందని యుద్ధాన్ని నివారించేందకు శాంతి చర్చల కోసం అంతర్జాతీయ సమాజం, కదలాలని కోరారు. ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక టూరిస్టులను హత్యచేయడం భారతీయులందరిని కలిచివేసిందని, ఇది దుర్మార్గ చర్య అన్నారు. అందుకు పాకిస్థాన్ కనీస పశ్చాతపం ప్రకటించకపోవడం, కాల్పుల ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులను ఇండియాకు అప్పగిస్తామని చెప్పక పోవడంతో భారత్ అనివార్యంగా చర్యలకు దిగిందన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధంతో ఆస్తినష్టం, ప్రాణ నష్టం సంభవించే అవకాశం వుందని దీనిని నివారించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలన్నారు. యుద్ధ సమయంలో దేశంలో మత విద్వేశాలు రగిలించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేసే అవకాశం వుందని ఇలాంటి ఘటనల పట్ల అప్రమత్తంగా వుండి ఐక్యతతో మతతత్వ, ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలన్నారు. యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు, ప్రజలకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం కారణంగా దేశంలో పౌరులకు, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి చర్చలు చేసి యుద్ధాన్ని నివారించాలని సిపిఎం పార్టీ ఆకాంక్షిస్తోందని అన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి,జిల్లా నాయకులు, పాదూరి శశిధర్రెడ్డి, రేమిడల పరుశు రాములు, ఎండి అంజాద్, తిరుపతి రాంమూర్తి పాదూరి గోవర్తన,రామారావు పాల్గొన్నారు.

